# రైతు వ్యతిరేకి కాంగ్రెస్

కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతుబంధు ఖతమే..

- రైతు బంధు నిలిపివేయాలని ఎన్నికల కమిషన్‌కు కాంగ్రెస్ ఫిర్యాదు
- సంక్షేమ పథకాలు నిలిపివేసేందుకు కుట్ర చేస్తున్నది..
- రాష్ట్ర బేవరేజేస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు, ఎమ్మెల్యే మాణిక్‌రావు, ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ ఎం.శివకుమార్



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర బేవరేజేస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు, ఎమ్మెల్యే మాణిక్‌రావు, ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ ఎం. శివకుమార్

జహీరాబాద్, అక్టోబర్ 26 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతుబంధు పథకాన్ని నిలిపివేయాలని కాంగ్రెస్ ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేసి, నిలిపివేసేందుకు కుట్ర చేస్తున్నదని రాష్ట్ర బేవరేజేస్ కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు ఆరోపించారు. గురువారం జహీరాబాద్ మండలంలోని దిడ్గిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు, ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మాల్కాపూరం శివకుమార్‌తో కలిసి మాట్లాడారు. సీఎం కేసీఆర్ రైతుబాంధవుడు.. రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తి దీంతో రైతు పథకం ఏర్పాటు చేసి పంట పెట్టుబడి కోసం ఎకరాకు రెండు పంటలకు రూ. 10 వేలు ఇస్తున్నారన్నారు. యాసంగిలో రైతులకు పంట పెట్టుబడి ఖర్చులు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉండగా, కాంగ్రెస్ పార్టీ రైతుబంధు పథకాన్ని నిలిపివేయాలని ఫిర్యాదు చేయడంపై మండిపడారు. రైతుల నోట్లలో మట్టి వేసే కుట్ర కాంగ్రెస్ పార్టీ చేస్తుందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంట్ సరఫరా చేసే, కాంగ్రెస్ నాయకులు వ్యవసాయకి 3 గంటల కరెంట్ చాలు అని మాట్లాడుతున్నారని ఆరోపించారు. కర్ణాటకలో వ్యవసాయనికి కరెంట్ సరఫరా చేయకపోవడంతో రైతులు రోడ్లపై ఆందోళనలు చేస్తున్నారన్నారు. ప్రజలను భయాందోళన కలిపించేందుకు కుట్ర చేస్తుందన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధ చెబుతారన్నారు.

**కాంగ్రెస్ అభివృద్ధిని ఆడ్డుకుంటుంది.. : ఎమ్మెల్యే**

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు కాకుండా కుట్ర చేస్తున్నదని జహీరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు అన్నారు. ప్రజలకు అన్నం పెట్టే రైతులకు సీఎం కేసీఆర్ ఇస్తూ రైతు బంధు పథకాన్ని నిలిపివేయాలని ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదచేయడం తగదన్నారు.

**68 లక్షల మంది రైతులు రోడ్డుమీదికి.. :**
**ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్**

కాంగ్రెస్ పార్టీ రైతు బంధు పథకాన్ని అడ్డుకుంటే తెలంగాణలో ఉన్న 68 లక్షల మంది రైతులు రోడ్డుపైకి వచ్చే పరిస్థితి ఉందని ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మాల్కాపూరం శివకుమార్ వివరించారు. తెలంగాణలో రైతు బంధు పథకం పొందుతున్న రైతులు రోడ్డు పైకి వచ్చి కాంగ్రెస్ పార్టీని తరమికొట్టే రోజులు వస్తాయన్నారు. ప్రపంచంలోనే ఎక్కవ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ ఉందన్నారు. సమావేశంలో అత్మ కమిటీ చైర్మన్ పెంటారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జి. గుండప్ప, జహీరాబాద్ బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తట్టు నారాయణ, నేతలు ఉన్నారు.

## కాంగ్రెస్‌ను భూస్థాపితం చేయాలి

ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, అక్టోబర్ 26 : రైతులకు మేలు జరుగుతుంటే ఓర్వలేని రైతు వ్యతిరేకి కాంగ్రెస్‌ను భూస్థాపితం చేయాలని ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం నారాయణఖేడ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రైతుబంధు పథకం ద్వారా రైతులకు పంట పెట్టుబడి సాయం అందజేయడం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుండగా, ఎన్నికలను సాకుగా చూపుతూ రైతుబంధు పెట్టుబడి పంపిణీని నిలిపివేయాలని ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం మరోసారి రైతుల పట్ల ఆ పార్టీకున్న వ్యతిరేక భావం బయటపడిందన్నారు. రైతులను ప్రోత్సహిస్తూ వ్యవసాయాన్ని లాభసాటి చేసేందుకు ఒకవైపు కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తుండగా, కాంగ్రెస్ పార్టీ మాత్రం కేవలం ప్రజలను మభ్యపెట్టే చర్యలకు పాల్పడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులను పట్టించుకొని ఆ పార్టీ ఎన్నికల్లో గెలిస్తే రైతుబంధు పెంచుతామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్న మాటలను ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. సమావేశంలో ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతుబంధు జోలికొస్తే కబడ్దార్..

- రైతు బంధు ఆపమనడం విడ్డూరం
- కొండాపూర్‌లో కాంగ్రెస్ పార్టీపై నిరసన



కొండాపూర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కొండాపూర్, అక్టోబర్ 26 : రైతులపై కాంగ్రెస్ పార్టీ కపట ప్రేమను చూపిస్తున్నదని కొండాపూర్ మండల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో ఏండ్లుగా రాష్ట్రాన్ని పరిపాలించారని, వారి హయాంలో తెలంగాణకు ఎంతో అన్యాయం చేశారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ రైతుల కోసం రైతుబంధు పథకాన్ని ప్రవేశ పెడితే దాన్ని కూడా నిలిపి వేయాలని కోరడం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. రైతుల కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశ పెడితే కాంగ్రెస్ పార్టీ నాయకులు నిలిపివేయాలని చెప్పడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పద్మావతి పాండురంగం, వైస్ ఎంపీపీ లక్ష్మీరాంచందర్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు రుక్మొద్దీన్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకం విఠల్, మాజీ సర్పంచ్‌లు, మండల ప్రధాన కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు ఇంద్రరెడ్డి, నగేశ్,ప్రకాశం, మోహన్‌గౌడ్, ఎంపీటీసీలు రాందాస్, నాయకులు రఘునాథ్‌రెడ్డి, రవి, దేవేందర్, నాగయ్య, అజీం తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ అంటే ప్రజలకు నమ్మకం

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



రాంపూర్‌లో మహిళలతో బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

- నాడు నై తెలంగాణ అన్న మైనంపల్లికి నేడు ప్రజలే గుణపాఠం చెబుతారు..
- 13 ఏండ్లు మైనంపల్లికి మెదక్ నియోజకవర్గం గుర్తు కురాలే..

నిజాంపేట, అక్టోబర్ 26 : ప్రజలు నమ్మిన పార్టీ బీఆర్‌ఎస్ అయితే, ఎమ్మెల్యేల టికెట్లు అమ్ముకునే పార్టీ కాంగ్రెస్ అని మెదక్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రాంపూర్ హనుమాన్ ఆలయంలో స్వామివారిని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలోని పలు ప్రధాన వీధుల వెంబడి పర్యటిస్తూ గ్రామస్తులను కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు సీఎం కేసీఆర్ ప్రాణ త్యాగానికి వెనకడుగు వేయలేదని, నాడు జై తెలంగాణ అని మేమంటే మైనంపల్లి నై తెలంగాణ అని ఆనాడే తెలంగాణ ప్రజలను మోసం చేసిండని ధ్వజమెత్తారు.13 ఏండ్లుగా మెదక్ నియోజకవర్గం మైనంపల్లికి గుర్తు రాలేదని, నేడు కొడుకు కోసం మెదక్‌కు వచ్చి మోసపూరితమైన మాటలు మాట్లాడుతున్నాడని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. రైతుల సంక్షేమం కోసం విజయవంతంగా అమలవుతున్న రైతుబంధు పథకాన్ని ఆపేయాలని ప్రతిపక్షాలు ఈసీకి ఫిర్యాదు చేయడం హేయమైన చర్య అన్నారు.

**గ్రామ మహిళలతో బతుకమ్మ ఆడిన ఎమ్మెల్యే..**

హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసేందుకు వచ్చిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దంపతులు, కుమారుడు పునీత్‌రెడ్డికి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వీధుల్లో పర్యటించిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని గ్రామస్తులు అప్యాయంగా పలకరించి కారు గుర్తుకే ఓటు వేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మహిళలతో కాసేపు ఎమ్మెల్యే బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సిద్ధిరాములు,ఎన్నికల జిల్లా ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ జడ్పీటీసీ విజయలక్ష్మి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, యూత్ మండలాధ్యక్షుడు రాజు, సర్పంచులు కవిత, బాల్‌నర్సవ్వ,అమరసేనారెడ్డి, అరుణ్‌కుమార్,గేమ్‌సింగ్,ఎంపీటీసీలు బాల్‌రెడ్డి,సురేశ్, మండల కో–ఆప్షన్ సభ్యుడు గౌస్, కల్వకుంట, నిజాంపేట పీఏసీఎస్ చైర్మన్లు అందె కొండల్‌రెడ్డి, బాపురెడ్డి, సోషల్ మీడియా మండలాధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్, మాజీ ఎంపీపీ సంపత్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు సంగుస్వామి, రాంపూర్ బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు యాదగిరి, నాయకులు ఉన్నారు.

# కాంగ్రెస్‌ను నమ్మితే బతుకులు ఆగమైతయ్..

అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్



జోగిపేటలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

అందోల్, ఆక్టోబర్ 26 : కాంగ్రెస్‌ను నమ్మితే మన బతుకులు ఆగమైతయ్.. రైతులంతా సీఎం కేసీఆర్ వెన్నంటే ఉన్నారనే అక్కస్సుతో ఆపార్టీ నాయకులు, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతుల నోట్లో మట్టి కొట్టాలనే లక్ష్యంతో రైతుబంధు ఆపాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారని.. దీన్ని గుర్తించి తెలంగాణ రైతన్నలు ఆపార్టీ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. పొరపాటును ఆ పార్టీకి ఓటు వేసిన పాపానికి ఎంతో శిక్ష అనుభవిస్తున్నామని పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్ర ప్రజలు ప్రతి రోజు బోరున విలపిస్తూ ఆపార్టీ, ఆక్కడి ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారని విమర్శించారు. గురువారం జోగిపేటలో స్టేట్ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి, నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి ఫారూఖ్ హుస్సేన్‌తో కలిసి కాంగ్రెస్ తీరును నిరసిస్తూ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను ఊరేగింపు నిర్వహించి దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పూర్తి రైతు వ్యతిరేకి అన్నారు. రైతులు సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్ వెంట ఉండడాన్ని జీర్ణించుకోలేక రైతుబంధు ఆపాలని ఈసీ ఫిర్యాదు చేసి వారి కపట బుద్ధిని బయట పెట్టుకున్నారన్నారు. కాంగ్రెస్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా రైతుల సంక్షే మం కోసం సీఎం అమలు చేస్తున్న పథకాలు ఆగవని రైతుల జోలికోస్తే కబర్దార్ అంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ మార్క్ఫెడ్ డైరెక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.